**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.19.09.2018.**

**<u>మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు జరిమానా</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని **పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.446/2013 సెక్షన్ 506, 509 ఐపిసి** కేసులో నిందితుడైన వణుకురు గ్రామానికి చెందిన కిలారు చిట్టి బాబు(43)పై ది.19.09.2018న 2వ అదనపు ఛీస్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు 509 ఐ.పి.సికి 6 నెలలు, జైలు శిక్ష మరియు రూ.1,000 మరియు 506 ఐ.పి.సికి 6 నెలలు, జైలు శిక్ష రూ.500 జరిమానా విధించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి వణుకూరు గ్రామానికి చెందిన కిలారు లక్ష్మీ(40) అను ఆమెను తన మరిది అయిన పై నిందితుడు కిలారు చిట్టి బాబు ప్రతిరోజు మధ్యం త్రాగివచ్చి తిడుతుండగా, ది.04.07.2013వ తేది మధ్యహ్నాం 2 గంటల సమయంలో చిట్టి బాబు తన వదిన అయిన లక్ష్మీని మరియు తన భర్తను కూడా దర్భాషలాడి చంపుతానని చెదిరించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితురాలు కిలారు లక్ష్మీ(40) పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అడిషినల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యమ్.డి.ఉమర్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన వణుకురు గ్రామానికి చెందిన కిలారు చిట్టి బాబు(43)ను ది.06.07.2013న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నలుగురు సాక్షులను విచారించి నేరం రుజువుకావడంతో ఏపిపి శ్రీమతి ఆర్.గీత గారి వాదనల మేరకు, 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు ది.19.09.2018న నిందితునకు 509 ఐ.పి.సికి 6 నెలలు, జైలు శిక్ష మరియు రూ.1,000 మరియు 506 ఐ.పి.సికి 6 నెలలు, జైలు శిక్ష రూ.500 జరిమానా విధించడం జరిగింది.

---xx---